క్లుప్తంగా

నేడు మొల్లేరులో గడప గడపకు

గంగవరం : మండలంలో మొల్లేరు సచివాలయం పరిధిలో మొల్లేరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు, సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి అధికారులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి : ఎంపీడీఓ

మొల్లేరు గ్రామంలో గురువారం జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరావు

జి.మాడుగుల: మండలంలో కిల్లంకోట, లువ్వాసింగి పంచాయతీల్లోని అలగాం, బూసుపల్లి, శంకులమిద్దే, చిలకపాలెం, ఎస్తాల, కమ్మరగొయ్యి, రోలుగుంట, బూరేల పనుకు, గొడ్డలికర్ర తదితర గ్రామాల్లో ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు బుధవారం సందర్శించారు. అలగాం-ఎస్తాల మధ్య జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలగాం గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేదని, గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామస్తులు అందజేశారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నాయకులు సత్యనారాయణ, సోమలింగం, పండన్న, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మహిళలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు దీప

వీఆర్ పురం: మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని చినమట్టపల్లి సచివాలయం మహిళా పోలీస్ పొడియం దీప అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం దిశ యాప్, గృహ హింస తదితర అంశాలపై స్థానిక మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహల మూలంగా జరిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్త సవలం సునీత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: గొందిపాకల పంచాయతీ చిక్కుడుబట్టి గ్రామంలో రూ.49లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఏజెన్సీలో కనీస అభివృద్ధి జరగలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శివారు గ్రామాలకు సైతం రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాలకు రవాణా సదుపాయం కలగడం ఆనందంగా ఉందన్నారు. పీఆర్ జె.యి బాలకిశోర్, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వంతాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను రోగులకు పంపిణీ చేస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు



కొక్కిరాపల్లిలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న డాక్టర్ వెంకటలక్ష్మి



కింద్రలో వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులు

పేదల ఆరోగ్యానికి రక్ష

- వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- రోగులకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందుల అందజేత

సాక్షి,పాడేరు: ఏజెన్సీలోని అన్ని వర్గాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సత్వర వైద్యం పొందాలని, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు కోరారు. వంతాడపల్లి సచివాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు, మందుల కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం వంటిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నార ని, ఆయనకు గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. రిఫరల్ కేసులకు కూడా ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని, గిరిజనులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకుడు పాంగి నవీన్, వలంటీర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

- జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభించింది. ప్రముఖ వైద్య నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చేశారు. వందలాదిగా ప్రజలు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. భారీ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, అధికారులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుతోందన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని సిర్గం పంచాయతీ తెంగడవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేశారు. నాయకుడు చిన్నారావు, భాస్కరరావు, సుందరరావు, ప్రకాష్, ప్రసాద్, సీతారాం, రఘునాథ్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని భీంపోల్‌లో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి, సర్పంచ్ భీమ్మాలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అశోక్, నాయకుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.

అరకులోయ టౌన్: మండలంలోని పద్మాపురంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 386 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ సుస్మిత, వైద్యాధికారులు డాక్టర్ ఏంజిల్, కమల, వైద్యులు డి.ఉదయ్ ప్రశాంత్, ఎస్.వినీల తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని ఓల్డా పంచాయతీలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 467 మందికి వైద్య సేవలందించారు. ఎంపీపీ కూడా రాజు బాబు, జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, వైద్యాధికారి డాక్టర్ అనూష, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఈవోపీఆర్డీ అశోక్, డీటీ రంగారావు, సీడీపీవో బాలచంద్రమణిదేవి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు శామ్యూల్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యుడు ఎం .విశ్వేశ్వరరావు, జేసీయస్ ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, సర్పంచ్‌లు బాలమ్మ, శ్యామ్‌సుందర్ తదిరులు పాల్గొన్నారు. అనంతరం మారెల ప్రభుత్వ పాఠశాలను ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు.

పెదబయలు: మండలంలోని రూఢకోట పీహెచ్‌సీ పరిధిలోని బొండాపల్లిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 525 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బొండా వరహాలమ్మ, ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, డాక్టర్లు కిశోర్, సత్యారావు, నిఖిల్, ఆర్ఐ సింహాచలం, సర్పంచ్ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

జి.మాడుగుల: మండలంలోని పాలమామిడి పరిధిలోని కొక్కిరాపల్లి బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 600 మందికి వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో పాల్గొన్న పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో గిరిజనులకు ఎంతో ప్రయోజనమన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐసీడీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసి పోషకాహారం స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. సర్పంచ్ ఎస్. రామకృష్ణ, ఎంపీటీసీలు సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, ఉపసర్పంచ్ రామస్వామి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూరుబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రామకృష్ణ, అంద్రయ్య, పంచాయతీ కన్వీనర్లు సూర్యప్రకాష్‌నాయుడు, బాలయ్యపడాల్, నాయకులు వలసయ్య, గంగరాజు,లక్ష్మణ్, వైద్యాధికారులు డాక్టర్లు శశికాంత్, విగ్నేష్, సీడీపీవో సువర్ణమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని బూదరాళ్లలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బడుగు రమేష్‌తో పాటు పలువురు నేతలు పర్యవేక్షించారు. విశాఖపట్నం కేజీహెచ్ నుంచి వచ్చి వైద్య నిపుణులు ఆర్.డి.నాగశ్వేత, ఎస్.శృజనలు, యూ.చీడిపాలెం, రాజేంద్రపాలెం వైద్యులు జయప్రకాష్, సంపత్‌బాబులు వైద్య పరీక్షలు చేశారు. రోగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి సీలకంఠం నాయుడు, సీహెచ్‌వో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాలు, కూరగాయలతో చేసిన వంటలు ఆకట్టుకున్నాయి. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఎంపీటీసీ కుమారి, సర్పంచ్‌లు సంజీవ్, సోమన్నదొర, మండల కన్వీనర్ సుధాకర్, ఉప సర్పంచ్ వనం బాబు, పీఏసీఎస్ చైర్మన్ సూరిబాబు, నారాయణ, తిరుపతి, కంతారం ఉప సర్పంచ్ వనంబాబు తదితరులు పాల్గొన్నారు

చింతపల్లిరూరల్: మండలంలోని అన్నవరం సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జేపీసీ శిబిరంలో 432 మందికి వైద్య పరీక్షలు చేశారు. 102 మందికి కంటి పరీక్షలు చేశారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, సర్పంచ్ సన్యాసిరావు , డీటీ రాజ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, ఎంపీటీసీ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: దుప్పులవాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 353 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు శివరత్నం, ట్రైకార్ డైరక్టర్ లోవరాజు, డాక్టర్లు సౌమ్య , హిమబిందు, సర్పంచ్‌లు కుమారి, దుర్గో, ఎంటీటీసీ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండంలోని కొట్టంపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 216 మందికి వైద్యపరీక్షలు చేసి, మందులు అందజేశారు. వైద్యులు ప్రత్యూష, ఎస్.సాయిరామ్, సతీష్, షమా, స్పందన, ఈఎన్‌టీ స్పెషలిస్టు కీర్తి వర్మ వైద్య సేవలందించారు. జెసిఎస్ మండల కన్వినర్ మోహన్, సర్పంచ్ సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని కింద్ర గ్రామంలో బుధవారం నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 217 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ సత్యనారాయణ, జిల్లా పార్టీ కార్యదర్శి వెంకటేష్‌రాజు వైద్యాధికారి డాక్టర్ ఉషశ్రీ , నోడల్ అధికారి డాక్టర్ వంశీ, జనరల్ సర్జన్ డాక్టర్.పి.సత్యనారాయణ, గైనకాలజిస్ట్ అఫ్రిన్, వైద్యులు రవీంద్ర, యామిని ప్రియదర్శిని, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు. 104, సచివాలయం, ఐసీడీఎస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పర్యవేక్షించారు.

వై.రామవరం: మండలంలోని పాతకోటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 363 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యం కోసం వచ్చిన గిరిజనులు



భీంపోల్‌లో స్టాల్‌ను పరిశీలిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, సర్పంచ్ తదితరులు



బొండాపల్లిలో రోగులకు పరీక్షిస్తున్న వైద్య నిపుణులు



ఓల్డాలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



బూదరాళ్లలోని శిబిరంలో కంటి పరీక్ష నిర్వహిస్తున్న వైద్యులు



అన్నవరంలోని శిబిరంలో చిన్నారిని పరిశీలిస్తున్న వైద్యులు



సీలేరులోని జగనన్న సురక్షలో పాల్గొన్న అధికారులు



కొట్టంపాలెం రోగులకు మందులు అందజేస్తున్న సిబ్బంది



పాతకోటలో శిబిరానికి వచ్చిన గ్రామస్తులు

కాశీపట్నం వంగకు గిరాకీ



సంతకు తీసుకొచ్చిన వంకాయలు

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం వారపు సంతలో ఈ వారం భారీగా వంకాయ వచ్చింది. సంతంతా వంగతో కళకళలాడింది. కాశీపట్నం వంకాయ మైదాన ప్రాంతాల్లో సైతం భలే డిమాండ్ ఉండడంతో కాశీపట్నం పరిసర ప్రాంతాల గిరిజనులు వంగను సాగు చేస్తుంటారు.. ప్రస్తుతం వంగ సీజన్ ప్రారంభం కావడంతో ఈ వారం గిరిజనులు వంకాయను భారీగా తీసుకువచ్చారు. ఈ వారం వంకాయ కిలో ధర రూ.50 నుంచి రూ.60 పలికింది. కావిడి రూ.600 నుంచి రూ.800 ధర పలికింది.. తట్ట రూ.300 నుంచి రూ.500 వరకు ధర పలికింది. మైదాన ప్రాంతాల నుంచి వ్యాపారులు భారీగా వచ్చి, వంకాయలను కొనుగోలు చేసి, వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలించారు.

దత్త క్షేత్రంలో శరన్నవరాత్రులకు ప్రత్యేక ఏర్పాట్లు

అనకాపల్లిటౌన్: జీవీఎంసీ విలీన గ్రామమైన సిరసపల్లి శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రంలో శరన్నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 15 నుంచి 24 వరకూ నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దత్త క్షేత్ర నిర్వాహకుడు అంజనేయరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న నవదుర్గ కలశ స్థాపన, పసుపు కొమ్ములతో అర్చన, లక్ష్మీగణపతి హోమం, 16న నిమ్మకాయలతో అర్చన, 17న గాజులతో అర్చన, 18న రవికల వస్త్రాలతో అర్చన, 19న ధనార్చన, మహామృత్యుంజయ హోమం, 20న సరస్వతీ పూజలో భాగంగా పుస్తకాలతో అర్చన, సామూహిక అక్షరాభ్యాసాలు, 21న వివిధ ఫలములతో అర్చన, 22న లక్ష్మీ గవ్వలతో అర్చన, చండీ హోమం, 23న మారేడు దళములు, గులాబీలతో అర్చన, 24న శమీ పూజ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నా రు. శరన్నవరాత్రుల్లో రోజూ సుమేరుకి అభిషేకం, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణ ఉంటుందన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



తుమ్మపాల సమీపంలో వరి పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ రామారావు

అనకాపల్లి రూరల్: సరైన సమయంలో తగు విధంగా సస్యరక్షణ చర్యలు చేపడితే వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చని అనకాపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రామారావు సూచించారు. బుధవారం మండలంలోని తుమ్మపాల సమీపంలో సాగులో ఉన్న వరి పొలాలను పరిశీలించి, రైతులకు తగు సూచనలిచ్చారు. పంటను ఆశించే తెగుళ్లను ముందుగా గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వలన ప్రస్తుతం తుమ్మపాల ప్రాంతంలో వరి పొలాలు ఆకుపచ్చగా కళకళలాడుతున్నాయని, ఆకుముడత, అగ్గితెగుళ్లు అక్కడక్కడ ఆశించాయన్నారు. వీటి నివారణ చర్యలను వివరించారు. ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ క్రాప్ నమోదు తర్వాత ఈకేవైసీ కూడా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ, రైతు నాయకులు పీలా బుజ్జి, వేగి వెంకట కన్న అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

దుర్గా నవరాత్రి ఉత్సవాలకు రాట మహోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

అనకాపల్లిటౌన్: గవరపాలెం వెంకటరెడ్డి నాయుడుగారి వీధిలో శివశక్తి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా నవరాత్రుల మహోత్సవంలో భాగంగా దుర్గామాత అమ్మవారి రాటమహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి శరన్నవరాత్రుల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీసాజన్య, రాంబాబు , రాముడు, నగేష్, జగన్, గణేష్, సత్యనారాయణ, కొణతాల పూర్ణచంద్రరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

వీఆర్ పురం: మండలంలో గురువారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎం.రత్నకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా వడ్డిగూడెంలో గురువారం, 6న రాజుపేటలో, 7న ములకనపల్లిలో, 10న రామవరంలో, 12న చిన్నమట్టపల్లిలో, 13న పెదమట్టపల్లి గ్రామ సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్థానికులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్యులను నియమించాలని వినతి



మంత్రి రజనికి వినతిపత్రం అందజేస్తున్న శాంతకుమారి తదితరులు

అరకులోయ టౌన్: ఏజెన్సీ ప్రాంతాల్లోని ఏరియా ఆస్పత్రుల్లో గైనిక్ వైద్యులను నియమించాలని కోరుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసీ చైర్ పర్సన్, అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి పాచిపెంట శాంతకుమారి బుధవారం వినతిపత్రం సమర్పించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన మంత్రి రజినీను మర్యాదపూర్వకంగా శాంతకుమారి తదితరులు కలిసి ఆస్పత్రుల్లో పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సోమేశ్వరరావు, చిన్నస్వామి, పద్మ, గంగాధర్, భీమరావు తదితరులున్నారు.

తపాలా శాఖ ఉద్యోగుల ధర్నా



సమ్మెలో పాల్గొన్న తపాలా శాఖ ఉద్యోగులు

రాజవొమ్మంగి: గ్రామీణ మండలంలోని డాక్ సేవక్‌లు బుధవారం ఒక రోజు సమ్మె చేపట్టారు. మండలంలోని 20 బ్రాంచ్ ఆఫీసుల్లో తపాలా సేవలు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ సబ్ పోస్టాఫీస్ ఎదుట ఉద్యోగులు ధర్నా చేశారు. 8 గంటల పనికి మాత్రమే పరిమితం చేయాలని, పెన్షన్ , బీమా గ్రాడ్యూటీ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీపీఎం ఆనంద్, పోస్టల్ యూనియన్ సభ్యులు సీతారామరాజు, విక్రమహంతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉపాధి



అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న సీఐ స్వామినాయుడు

కొయ్యూరు: అల్లూరి జిల్లాలో ఉజ్వల మల్టీ రిఛార్జ్ కంపెనీలో చేరేందుకు ఆశక్తి చూపిన 30 మందికి సీఐ స్వామినాయుడు బుధవారం నియామకపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత దీనిని ఉపయోగించుకోవాలని కోరారు.

అల్లూరి జిల్లాలో ప్రతీ మండలానికి ఇద్దరిని తీసుకున్నారని, దీంతో పాటు మండల కో-ఆర్డినేటర్లను తీసుకున్నారన్నారు. కంపెనీ అధినేత నందక గౌరినాయుడు గిరిజనులకు ఉపాధి కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని మండలాల్లోను దీని ద్వారా ఉపాధి పొందుతారన్నారు. జిల్లా కో-ఆర్డినేటర్ అర్జున్‌రెడ్డి, చంద్రరావు, రాజు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందన



భాగ్య, భీష్మనందినిలను అభినందిస్తున్న సిబ్బంది

రావికమతం: రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి విశాఖ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి న టి.అర్జాపురం హైస్కూల్ విద్యార్థినులను ఆ హైస్కూల్ హెచ్‌ఎం, పీడీ, ఇతర ఉపాధ్యాయు లు బుధవారం అభినందించారు.

బాల్‌బాడ్మింటన్ సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలు కర్నూలు జిల్లా మహానందిలో సెప్టెంబ రు 30, అక్టోబరు 1,2 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ జట్టులో ఆడిన విద్యార్థినులు మత్స భాగ్య,మలిచెట్ల భీష్మనందిని ప్రతిభ కనబరిచారు.వారిని ఆ హైస్కూల్ కమిటీ చైర్మన్ ఎం. శివయ్యనాయుడు, హెచ్‌ఎం ఎం.కె.ఆర్.ఎస్. నాయుడు, పీడీ రమేష్‌నాయుడు, సీఆర్‌ఎంటీ గుంటూరు రామారావు తదితరులు అభినందించారు.

రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాల పంపిణీ

మునగపాక : రైతులకు రాయితీపై యంత్రాలను అందజేస్తున్నామని మండల పశు వైద్యాధికారి లావేటి ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. రాయితీ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్థానిక పశువైద్యాలయంలో బుధవారం రైతులకు గడ్డి కత్తిరించే యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రం ఖరీదు రూ.33970 కాగా 40 శాతం రాయితీ అనగా రూ.13588 కాగా రైతు తన వాటాగా రూ.20382 చెల్లిస్తే సరిపోతుందన్నారు. పశుగ్రాసాన్ని ముక్కలుగా కోసి పశువులకు అందించడం వల్ల గడ్డి వృధాను అరికట్టవచ్చని అన్నారు. అలాగే పశువు జీర్ణం అరుగుదల పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ముదురుగడ్డిని కత్తిరించి పశువులకు వేయడం వల్ల పాలలో కొవ్వు శాతం పెరుగుతుందన్నారు. యంత్రాలు కావాల్సిన రైతులు సమీపంలోని ఆర్‌బీకేలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రదీప్‌కుమార్ కోరారు.